RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 29 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 7-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

చీకటి సమయాన యేకమ్ముగా రాత్రి
తిరుగుటెల్లగాదు ధీరుడనగ
చిక్కులెన్నియున్న చిరునవ్వు చిందించి
నడుచునట్టి నరుడు నాగరికుడు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## అన్నామలైకు భారీ ఫాలోయింగ్

- 'వియ్ ద లీడర్స్' ఉద్యమానికి ఊహించని మద్దతు
- ఒక్కరోజులోనే 14 లక్షలమంది ఫాలోవర్లు చేరిక
- నైతిక రాజకీయాల కోసం 'ఏపీజే అబ్దుల్ కలాం కేంద్రం'
- వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడదాం: యువతకు పిలుపు

చెన్నై
తమిళనాడు రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై పార్టీకి రాజీనామా చేసిన 24గంటల్లోనే 14లక్షలకు పైగా ప్రజలు ఆయనతో చేరారు. తాను చేపట్టే 'వుయ్ ద లీడర్స్' ఉద్యమంలో చేరాలని కోరుతూ అన్నామలై ఆన్‌లైన్ లింక్ ను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో పెద్దఎత్తున స్పందన వస్తోంది. శుక్రవారం నుంచి శనివారం సాయంత్రానికి 14లక్షలకు పైగా ప్రజలు అందులో చేరారు. ఇంకా సభ్యత్వాలు కొనసాగుతున్నాయి. ఇదే పేరుతో ఆయన 2020లోనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. శుక్రవారం అన్నామలై మాట్లాడుతూ.. నైతిక రాజకీయాల కోసం ఏపీజే అబ్దుల్ కలాం కేంద్రాన్ని

-మిగతా 2 లో



# సహారా ఎడారిలో విషాదం..

**దాహంతో 49 మంది మృతి**

- మధ్యలో ఆగిపోయిన ట్రక్కు..
- రోజుల తరబడి ఎడారిలో చిక్కుకున్న ప్రయాణికులు
- ఇద్దరి సాహసంతో వెలుగులోకి ఘటన
- ఎండ తీవ్రత, నీటి కొరతతో ప్రాణాలు కోల్పోయిన వలసదారులు
- ట్రక్కు చుట్టూ మృతదేహాలు..
- సహారా ఎడారిలో హృదయవిదారక దృశ్యాలు

**సహారా జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా..

-మిగతా 2 లో



## చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు ద్రోహం..

- సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్ రావు ఫైర్
- బీఆర్ఎస్ పాదయాత్ర భయంతోనే సీఎంకు నిద్ర కరువైంది
- సాగునీటి ప్రాజెక్టులపై మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు రేవంత్‌కు లేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయినా పాలమూరుకు చేసిందేమీ లేదు
- ఏపీ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటుంటే.. తెలంగాణ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లుంది
- కృష్ణా జలాల వైఫల్యంపై రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శనలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి మతిలేని మాటలు అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.ఓ మీడియా ప్రతినిధితో మాట్లాడిన హరీశ్ రావు.. బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతో సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టంచేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఎ

-మిగతా 2 లో

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

**ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం**

- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాలేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లాలో రూ.2,284 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ మార్కెట్ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెడుతుందని, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ చూపుతుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేస్తూ, తెలంగాణను ప్రపంచస్థాయి నగరాలు, పారిశ్రామిక కేంద్రాల సరసన నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.

2






## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- ప్రధాని చేతగానితనం వల్ల విద్యార్థులు రోడ్డున పడ్డారు
- వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- లిబర్టీ సర్కిల్ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రధాని చేతగానితనం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థతను వ్యతిరేకిస్తూ శనివారం లిబర్టీ సర్కిల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఐదు రాష్ట్రాలు ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు.
పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమే..
ప్రధాని చేతగానితనం వల్ల విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. దేశవ్యాప్తంగా

-మిగతా 2 లో




# కాక్రోచ్‌లా.. విశ్వరూపం!

- ఢిల్లీలో జెన్ జెడ్ నిరసన
- కాక్రోచ్ తొలి కార్యక్రమం సక్సెస్
- విద్యావ్యవస్థ వైఫల్యాలపై ఆందోళనకు పిలుపు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ధర్నా
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ సహా భారీగా యువత హాజరు
- కాక్రోచ్ మాస్క్ ధరించి నిరసనలో పాల్గొన్న జెన్ జెడ్ తరం

2

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, దేశ విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వేదికగా భారీ ఉద్యమం మొదలైంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పిలుపునిచ్చిన జంతర్ మంతర్ శాంతియుత నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు అధికారికంగా అనుమతి ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం నుంచే జంతర్ మంతర్ వద్దకు యువత భారీగా తరలివచ్చారు. అక్కడ శాంతియుతంగా నిరసన ప్రదర్శన కొనసాగింది. ఈ నిరసనలో సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుంది. నిరసనలో కాక్రోచ్ మాస్కులతో యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ డ్రోన్ల దాడి.. కూల్చివేసిన యూఎస్ ఆర్మీ
- ప్రతికారంగా ఇరాన్ రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు
- కువైట్ విమానాశ్రయంపై డ్రోన్ల దాడి.. ఒకరి మృతి, పలువురికి గాయాలు
- సముద్రంలో ఇరాన్ చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న అమెరికా
- ఇరాన్ ఇంధన రంగంపై మరిన్ని కఠిన ఆర్థిక ఆంక్షలు
- హెజ్బుల్లా తిరస్కరణతో సంక్షోభంలో పడ్డ కాల్పుల విరమణ ఒప్పందం
- దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 9 మంది మృతి
- ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే జలసంధి పునరుద్ధరణ: ఇరాన్ డిమాండ్

**టెహ్రాన్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది.

-మిగతా 2 లో

# భూ దందాను.. అడ్డుకుంటాం


**లక్షల కోట్ల విలువైన భూమి స్వాహా**

- సీఎం కుటుంబ సభ్యులతో సహా ప్రజాప్రతినిధులు భాగస్తులు
- పేరుకే రేవంత్ రెడ్డి పాలన.. నడుస్తుంది కేటీఆర్ పాలనే
- కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డ కవిత



**హైదరాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాల్లో ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా.. పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీ ఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారని, శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని..

-మిగతా 2 లో



## కోడింగ్‌లో.. భారత్ భేష్

- ఐటీ రంగంలో భారత్ తిరుగులేని శక్తి
- భారత విద్యా, ప్రతిభ ప్రమాణాలు అద్భుతం
- భారత్, రష్యాది సోదర సంబంధమన్న పుతిన్
- పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లకు భారత్ లొంగదని పునరుద్ఘాటన
- ప్రధాని మోదీ నాయకత్వానికి పుతిన్ కితాబు

న్యూఢిల్లీ,
భారతదేశ ప్రతిభ, విద్యా ప్రమాణాలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. ఇరుదేశాల మధ్య ఉన్న సంబంధాలు కేవలం దౌత్యపరమైనవి కావని, అవి పూర్తి నమ్మకం, సోదర భావంతో కూడుకున్నవని స్పష్టం చేశారు. రష్యాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదిక' (ఎస్పీఈఐఎఫ్ 2026) ప్లీనరీలో మాట్లాడుతూ.. భారతదేశానికి ఉన్న మానవ వనరుల శక్తిని పుతిన్ ప్రత్యేకంగా కొనియాడారు. సాంకేతిక రంగంలో భారతీయ ఐటీ నిపుణులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు ప్రపంచవ్యాప్తంగా అద్వితీయమైన గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. "భారతదేశ ప్రజలు ఎంత ప్రతిభావంతులో, ఎంతటి విద్యావంతులో మాకు బాగా తెలుసు. ముఖ్యంగా కోడింగ్ రంగంలో భారతీయులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచారు. అంతర్జాతీయ ఐటీ పరిశ్రమలో ఇండియానే లీడర్" అని పుతిన్ పేర్కొన్నారు. ఇదే వేదికపై భారత వ్యూహాత్మక స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పుతిన్ ఆబాలించారు. రష్యాతో సంబంధాలను తగ్గించుకోవాలంటూ అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఒత్తిడి తెచ్చాయని, భారత్ వాటిని తిప్పికొట్టిందని వ్యాఖ్యానించారు. భారత్ లేదా చైనా లాంటి సార్వభౌమాధికారం ఉన్న దేశాలు విదేశాల నుంచి వచ్చే ఎలాంటి ఆదేశాలను ఖాతరు చేయవని, స్వతంత్ర నిర్ణయాధికారమే

-మిగతా 2 లో

## ప్లాస్టిక్ కరెన్సీని పరిశీలిస్తున్నాం.. ఆర్బీఐ గవర్నర్

2 లో



## సహారా ఎడారిలో విషాదం..

మొదటి తరువాయి

వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు.
చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలసవెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు.
గతంలోనూ అనేక మంది ఇసుక వేడి,
దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తుచేసుకున్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

మొదటి తరువాయి

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ అండగా ఉంటుంది..
విద్యార్థులు నెలల తరబడి కష్టపడి సిద్ధమైతే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృథా అయింది. చైనా వాళ్లు దేశంలోకి చొచ్చుకొని రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వ చేతగాని తనమే. కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే నీట్ పరీక్షల వైఫల్యం జరిగింది. నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## అన్నామలైకు భారీ ఫాలోయింగ్

మొదటి తరువాయి

కోయంబత్తూర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు ప్రకటించారు. ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి మంచి ఉద్దేశంతో నాడు భాజపాలో చేరానని, అదే ఉద్దేశంతో నేడు కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఒక సామాన్యుడు రాజకీయాల్లోకి రావడం చాలా పెద్ద విషయమని అన్నారు. నేతల దగ్గరకు ప్రజలకు తీసుకువెళ్లడం కాకుండా.. రాజకీయాలనే ప్రజల వద్దకు తీసుకువెళ్లడమే తన ఆలోచన అని పేర్కొన్నారు. సంప్రదాయ, వంశపారంపర్య రాజకీయాలను అంతం చేయడానికి తనతో కలసిరావాలని యువతను కోరారు. వియ్ ది పీపుల్‌ను ప్రారంభించిన ఒక్క రోజులోనే కొత్తగా 14 లక్షల మంది వాలంటీర్లుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగడమే తన లక్ష్యమని అన్నామలై ఇప్పటికే స్పష్టం చేశారు. సామాన్యుల ప్రయోజనాలే కేంద్రంగా రాజకీయాలు ఉండాలని చెప్పారు. అసలైన మార్పునకు దారితీసే రాజకీయాల అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు గట్టి పునాదులు వేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. వ్యక్తి పూజకు, కుటుంబరాజకీయాలకు తావులేదని చెప్పారు. తన ఉద్యమానికి వాలంటీర్లే జీవనాడి అని అన్నారు. కొత్త తరం నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, క్షేత్రస్థాయిలో అసలైన మార్పు కోసం వాలంటీర్లు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణం.. ఇలా తమకు నచ్చిన రంగాన్ని వాలంటీర్లు ఎంచుకుని చేతనైన మేరకు తాముంటున్న చోట మేలి మార్పులు తీసుకురావాలని కోరారు. రాబోయే రోజులు మరింత మెరుగ్గా ఉండేలా తాను చేస్తున్న ప్రయత్నాలను చేయూతను ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### చంద్రబాబుతో కుమ్మక్కై
## తెలంగాణకు ద్రోహం..

మొదటి తరువాయి

సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైందని విమర్శించారు. ఈ వైఫల్యానికిగానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు.

### భూ దందాను..
## అడ్డుకుంటాం

మొదటి తరువాయి

దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.
నడుస్తుంది కేటీఆర్ పాలనే..
సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీశ్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ స్వార్థంతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు.
పవన్ కొన్నది శిఖం భూమే..
తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకుంటామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కు మద్దతిస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాల శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

-ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
-వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
-వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
-కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
-ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాలేశ్వరం అంటూ ప్రచారం
-ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
-అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
-కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి




**రంగారెడ్డి,**
రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళు ల్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు.

కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్ఆర్ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

## కాక్రోచ్‌లా.. విశ్వరూపం!

- ఢిల్లీలో జెన్ జెడ్ నిరసన
- కాక్రోచ్ తొలి కార్యక్రమం సక్సెస్
- విద్యావ్యవస్థ వైఫల్యాలపై ఆందోళనకు పిలుపు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ధర్నా
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ సహా భారీగా యువత హాజరు
- కాక్రోచ్ మాస్క్ ధరించి నిరసనలో పాల్గొన్న జెన్ జెడ్ తరం

**న్యూఢిల్లీ,**
నిరసనలో పాల్గొన్న అభిజీత్..
కాగా, నిరసనకు వచ్చే వారు ఒక పుస్తకం, జాతీయ జెండా తీసుకురావాలని సీజేపీ నేత అభిజీత్ సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జంతర్ మంతర్ వద్ద అందరినీ కలుసుకోవాలని ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రేమ, శాంతి, రాజ్యాంగబద్ధ విలువల ఆధారంగా కొనసాగాలని తెలిపారు. నిరసనలో పాల్గొనేవారు పోలీసు సిబ్బందికి పూలు అందించికృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమం హింసాత్మకంగా కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో



కొనసాగాలని, ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఈ నిరసన కార్యక్రమం కొనసాగడం విశేషం.

**అరెస్టు చేసే దీక్ష చేస్తాం : సోనమ్ వాంగ్‌చుక్**
ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. దిప్పేను అరెస్టు చేస్తే తాను ఆరు వారాలపాటు నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. నిరసనలో పాల్గొనే యువత శాంతియుతంగా వ్యవహరించాలని, అతి కారులతో సహకరించాలని సూచించారు. నీటి సీసాలు, మొబైల్ ఫోన్లు వంటి అనవసరమైన వస్తువులనే వెంట తీసుకురావాలని చెప్పారు. పూలు తీసుకురావాలని కూడా ప్రోత్సహించారు. అలాగే ఎవరైనా ఆయుధాలు లేదా అనుమానాస్పద వస్తువులు తీసుకువస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**భారీగా పోలీసుల మోహరింపు**
నిరసన నేపథ్యంలో జాతీయ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్ మంతర్ పరిసరాలతో పాటు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా నగరము ప్రవేశ మార్గాలు, కీలక ప్రాంతాల్లో అదనపు భద్రత సిబ్బందిని మోహరించారు. శాంతి భద్రతలు విఘాతం కలగకుండా వెయ్యి మందికి పైగా పోలీసులను రంగంలోకి దించారు. అయితే పౌరుల నిరసన నిర్వహణకు సంబంధించి అధికారిక అనుమతి అత్యవసరం అందలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల పర్యవేక్షణతో పాటు ఇతర సమాచారం ఆధారాలపై ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు 3

## కోడింగ్‌లో.. భారత్ భేష్

మొదటి తరువాయి

ఆయా దేశాల బలమని పేర్కొన్నారు.
మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి..
ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పుతిన్ కొనియాడారు. ఇది రాత్రికి రాత్రి వచ్చిందని కాదు, మోదీ ప్రభుత్వ కష్టానికి నిదర్శనమని చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉన్న 60 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని త్వరలోనే 100 బిలియన్ డాలర్లకు పెంచడానికి రష్యా కట్టుబడి ఉందని.. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, హైడ్రోకార్బన్ రంగాలు ఈ వృద్ధికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్లాస్టిక్ కరెన్సీని పరిశీలిస్తున్నాం.. ఆర్బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ:**
పాలిమర్ లేదా ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) పరిశీలిస్తున్నదని ఆ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శనివారం తెలిపారు. 'మేము దీని లాభనష్టాలు, అమలు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నాం' అని ఆయన చెప్పారు. పాలిమర్ నోట్లకు సంబంధించి వచ్చిన వార్తల్లో వాస్తవం ఉన్నదని, అయితే కేంద్ర బ్యాంకు దీనిపై నిర్ణయానికి రాలేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నగదు కొరత ఏర్పడిందని వార్తలు వచ్చిన నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థ అంతటా పంపిణీకి తగినంత నగదు అందుబాటులో ఉన్నదని స్పష్టం చేశారు. స్థానికంగా ఎక్కడైనా కొరత ఏర్పడితే త్వరగా స్పందించడానికి కేంద్ర బ్యాంకు సిద్ధంగా ఉన్నదని తెలిపారు.


## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

మొదటి తరువాయి

ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు,
దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్-అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లోని ఎక్కువ భాగాన్ని ఇజ్రాయెల్ ఇప్పటికే తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరవాలన్నా, శాశ్వత కాల్పుల విరమణ కుదరాలన్నా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగాలని ఇరాన్ పట్టుబడుతోంది.

# నేటి రాశి ఫలితాలు





**మేషరాశి**
చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆలయ దర్శనాలు చేసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి కలుగుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. అదృష్ట రంగు: ఏరుపు : సంఖ్య8

**వృషభరాశి**
ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చిన్ననాటి విషయాలు గుర్తు చేసుకుంటారు. గృహమున కొన్ని సంఘటనలు ఆశ్చర్యం కలిగిస్తాయి. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వ్యాపార పరంగా అవరోధాలు అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగ అనుకూలత కలుగుతుంది. అదృష్ట రంగులు: తెలుపు సంఖ్య:9

**మిధునరాశి**
ముఖ్యమైన పనులలో శ్రమకు ఫలితం ఉండదు. ప్రయాణాలు వాయిదా వేయటం మంచిది. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితులతో కలహా సూచనలు ఉన్నవి. కొత్త ఋణయత్నాలు వేగవంతం చేస్తారు. ఉద్యోగాలలో ఊహించని సమస్యలు కలుగుతాయి. అదృష్ట రంగు: ఆకుపచ్చ సంఖ్య: 1

**కర్కాటకరాశి**
కొన్ని వ్యవహారాలు శ్రమతో పూర్తి చేస్తారు. బంధుమిత్రులతో విభేదాలు కలుగుతాయి. అనారోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి. చేపట్టిన పనులు మధ్యలో వాయిదా పడతాయి. కుటుంబంలో ఊహించని వివాదాలు కలుగుతాయి. వ్యాపారాలు నిరాశ పరుస్తాయి. ఉద్యోగాలలో పని ఒత్తిడి అధికమవుతుంది. అదృష్ట రంగు: వెండి రంగు సంఖ్య: 2

**సింహరాశి**
విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. చేపట్టిన పనులలో ఆకస్మిక విజయం సాధిస్తారు. ప్రతికూల పరిస్థితుల నుండి తెలివిగా బయటపడతారు. వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగ వాతావరణం సంతృప్తికరంగా ఉంటుంది. అదృష్ట రంగు: బంగారు రంగు సంఖ్య:3

**కన్యరాశి**
చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆలయ దర్శనాలు చేసుకుంటారు. సమాజంలో పేరు కలిగిన వ్యక్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. అదృష్ట రంగు: ఆకుపచ్చ, సంఖ్య: 4

**తులరాశి**
అనారోగ్య సమస్యల విషయంలో అశ్రద్ధ పనిచేయదు. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. కొన్ని పనులు వ్యయప్రయాసలతో గాని పూర్తి కావు. బంధువులతో మాటపట్టింపులు కలుగుతాయి. వ్యాపారాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. ఉద్యోగ వాతావరణం నిరాశ కలిగిస్తుంది. అదృష్ట రంగు అదృష్ట రంగు: తెలుపు, సంఖ్య: 5

**వృశ్చికరాశి**
దూరప్రయాణాలలో శ్రమ మరింత అధికమవుతుంది. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు కష్టానికి తగిన ఫలితం ఉండదు. వృత్తి వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చేయడం మంచిది కాదు. చేపట్టిన వ్యవహారాలలో అవాంతరాలు తప్పవు. అదృష్ట రంగు: మెరున్, సంఖ్య :6

**ధనస్సురాశి**
ఆర్థికాభివృద్ధి కలుగుతుంది. దూరపు బంధువుల నుండి కీలక విషయాలు సేకరిస్తారు. ప్రముఖుల సలహాలు కొన్ని వ్యవహారాలలో పనిచేస్తాయి. మంచి మాట తీరుతో ఇంటా బయట అందరినీ ఆకట్టుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో హోదాలు పెరుగుతాయి. అదృష్ట రంగు :పసుపు, సంఖ్య: 7

**మకరరాశి**
అనుకోని ప్రయాణాలు వస్తాయి. ఋణదాతల నుండి ఒత్తిడులు పెరుగుతాయి. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టకపోవటం మంచిది. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగక నిరాశ పెరుగుతుంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి. అదృష్ట రంగు: నీలం, సంఖ్య :8

**కుంభరాశి**
నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలమవుతాయి. ఉద్యోగులు అధికారుల సహాయ సహకారాలు పొందుతారు. వ్యాపారస్తులకు అవసరానికి ధన సహాయం లభిస్తుంది. బంధు మిత్రుల నుండి శుభవార్తలు అందుతాయి. మిత్రుల నుంచి ఆకస్మిక ధన లబ్ధి పొందుతారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అదృష్ట రంగు: నీలం,సంఖ్య :9

**మీనరాశి**
ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. నూతన ఋణ ప్రయత్నాలు చేయవలసి వస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. చేపట్టిన పనులలో శ్రమ మరింత అధికమవుతుంది. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో మరింత ఒత్తిడులు పెరుగుతాయి. అదృష్ట రంగు: పశువు సంఖ్య:1

**(రాశి ఫలాలు నిపుణులు సలహాలతో పరిగణించండి)**

**శ్రీ కాలభైరవ ఉపవాసకులు**
**దక్క జంబులయ్య (స్వామి)**
**9491163914**



# కోహెడ మార్కెట్ ప్రారంభం పై బీఆర్ఎస్ ధ్వజం

**-కాంగ్రెస్ రీ--లాంచ్ డ్రామాలు అంటూ విమర్శలు**



**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన కోహెడ అంతర్జాతీయ పండ్ల మార్కెట్ ప్రాజెక్టును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకునేందుకు రీ--లాంచ్ డ్రామాలు ఆడుతోందని బీఆర్ఎస్ మండల పార్టీ తీవ్రస్థాయిలో విమర్శించింది.ఆమనగల్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్ రావు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, "కోహెడ మార్కెట్ ఏర్పాటు క్రెడిట్ అంతా కేసీఆర్‌దే. గత ప్రభుత్వం చేసిన పనుల బోర్డులు మార్చి పాత ప్రాజెక్టులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతూ కాంగ్రెస్ కాలక్షేపం చేస్తోంది" అని ధ్వజమెత్తారు.వారు మాట్లాడుతూ, గతంలో కోహెడలో 200 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించి, అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్లు సిద్ధం చేసి, రూ. 350 కోట్ల నిధులు కూడా మంజూరు చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విలువైన భూములపై రియల్ ఎస్టేట్ లాబీయింగ్ చేస్తోందని, పేదల భూములు లాగుకోవడమే ఎజెండాగా పనిచేస్తోందని ఆరోపించారు.బటాసింగారంలో ఫ్రూట్ మార్కెట్ కోసం కేటాయించిన 200 ఎకరాల భూములను రద్దు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో టీజీఐఐసీకి అప్పగించడం వెనుక పెద్ద భూకుంభకోణం ఉందని వారు విమర్శించారు. "చేతనైతే కొత్త ప్రాజెక్టులు తెచ్చి శంకుస్థాపనలు చేయాలి కానీ, ఈ రీ--లాంచ్ డ్రామాలు ఏంటి?" అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు వీరయ్య, సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, పరమేష్, సూరిగిమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిన రైతులు, నాయకులు



**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి రైతులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు, కడ్తాల, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుంచి సుమారు 100 బస్సులు, వాహనాలు కేటాయించి జన సమీకరణ చేపట్టారు.కడ్తాలలో డిసిసి ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఎంపీడీవో సుజాత, ఏవో కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యా నాయక్ల సమక్షంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి వాహనాల కాన్వాయిని ప్రారంభించారు.సభకు తరలిన రైతులు, మహిళలు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు అనుకూలంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు చేగురి వెంకటేష్, బిక్షపతి, జవహర్లాల్ నాయక్, హీరా సింగ్, చెన్నయ్య, బాలరాజు, నరేందర్, కరుణాకర్ గౌడ్, మహేందర్, జాంగిర్ బాబా, తులసి రామ్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస్, జంగారెడ్డి, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో ఉపాధి కూలీ మృతి

**గుండెపోటుతో కూలిన శ్రామికుడు**



**నందికొట్కూరు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న శ్రామికుడు నిజాముద్దీన్ (62) గుండెపోటుతో కూలి మృతి చెందాడు.జాబ్ కార్డు నంబర్ 10672 కలిగిన ఆయన వంటకాలువ పనిలో నిమగ్నమై ఉండగా అకస్మాత్తుగా కుప్పకూలారు. సహచరులు వెంటనే గ్రామానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడికి చేరుకునేలోపే ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై ఉపాధి హామీ ఏపీవో జయంతి, పీఏ ఫయాజ్ భాష మరియు సిబ్బంది మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

# డోన్ సబ్ డివిజన్ పరిధిలో నేరాల సమీక్ష

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలు**



**నంద్యాల, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం డోన్ సబ్ డివిజన్ నేరాల సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు, కేసుల పురోగతి, నేరాల నియంత్రణపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.ఎస్పీ మాట్లాడుతూ, "చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు, చిన్నపిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు. అవసరమైతే రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలి" అని ఆదేశించారు.ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, క్యాట్ ఐస్, రోడ్డు బోర్డర్ లైన్స్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు."పోలీస్ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటాం. నేరరహిత సమాజ స్థాపనకు అంకితభావంతో పనిచేయాలి" అని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డోన్ ఎస్డీపీఓ శ్రీనివాస్, సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు




**మెదక్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ లింగం మాట్లాడుతూ, "గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే పూర్తి సమాచారం ఇవ్వకూడదు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ లేదా పోలీసులను సంప్రదించాలి" అని సూచించారు.గ్రామ సర్పంచ్ యాదరిగౌడ్ మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఉపసర్పంచ్ స్వాతి శ్రీకాంత్ మహిళలు తమ హక్కులు తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పంచాయతీ కార్యదర్శి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై షీ టీమ్ సేవలపై ఆసక్తిగా తెలుసుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తాం

- మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసిని



**హుజురాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసిని, మనోజ్ రావుతో కలిసి పట్టణంలోని 13, 16, 17వ వార్డుల్లో సమావేశాలు నిర్వహించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి, సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, ఏఈ నరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వార్డు కౌన్సిలర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడీ సూపర్వైజర్ రమ్య, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ తెలిపారు.

# సీఎం సభకు భారీగా తరలిన రైతులు, మహిళలు



**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆమనగల్లు మండలం నుంచి రైతులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 19 బస్సులు, ఇతర వాహనాలు కేటాయించారు.ఆమనగల్లులో ఎంపీడీవో జయరాం విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు జగన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మానయ్య, ఏవో శ్రీనివాస్ గౌడ్ల సమక్షంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు బస్సులను ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలలో పెద్ద ఎత్తున రైతులు, మహిళలు సభకు తరలి వెళ్లారు.

# రైతు సంక్షేమం కోసమే భూ హక్కు -- మీ హక్కు

-చెరుకుచెర్లలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**నందికొట్కూరు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో శనివారం జరిగిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నూతన పట్టాదారు పాసుపుస్తకాలతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. రైతుల హక్కులు రక్షించేందుకు ప్రభుత్వం రీ--సర్వే 2.0 చేపట్టింది. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో 550 పట్టాదారు పాసుపుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తయారు చేసిన ఈ పాసుపుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పెట్టుబడులు సులభంగా లభిస్తాయని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య అంగన్వాడి సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసి, పౌష్టికాహారం నాణ్యత, స్టాక్ నిల్వలు, వంటగది పరిశుభ్రతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సర్వోత్తమ్, నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మిడ్తూరు మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, శివరామరెడ్డి, స్వామిరెడ్డి, సుధాకర్ యాదవ్, రైతులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ అకాడమీ క్రీడాకారులు




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగత్‌నగర్‌లోని చైతన్య యూత్ క్లబ్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్--9 చదరంగం పోటీల్లో జీనియస్ చెస్ అకాడమీకి చెందిన ఎం. సాన్విత, జీ. తాన్వి, ఎన్. సాన్విత, ఎల్. అద్వైత, హీమాన్స్ రావు, కె. స్నితిక్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన క్రీడాకారులను అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, డైరెక్టర్ అనూప్ కుమార్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి అర్హత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విజేతలు ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారుల ప్రతిభ రాష్ట్రస్థాయిలో పరీక్షించబడనుంది.

# నీటి సమస్య పరిష్కారంపై సిపిఎం ధన్యవాదాలు

-పారుమంచాల గ్రామంలో అధికారుల స్పందన



**నందికొట్కూరు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కోటవీధిలో ప్రజలు ఆందోళన చేపట్టారు.ప్రజల వినతిని ప్రభుత్వ యంత్రాంగం వెంటనే పరిగణనలోకి తీసుకొని నీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఎం. కర్ణ మాట్లాడుతూ, "ప్రజల తరఫున ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించడం అభినందనీయం" అని అన్నారు.




# ప్రభుత్వ--ప్రైవేట్ కళాశాలల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ డిమాండ్

-వినతిపత్రం అందజేసిన జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్




**నాగర్‌కర్నూల్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో వెంకట్ రమణ)కు జూనియర్ కళాశాలల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ల్యాబ్ సదుపాయాలు లేక విద్యాభ్యాసం దెబ్బతింటోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రైవేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. "ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, సరైన అనుమతులు లేకుండా కొన్ని కళాశాలలు నడుస్తున్నాయి. కనీస మౌలిక వసతులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. మెటీరియల్స్, ప్రత్యేక కోచింగ్ పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు" అని శాంతన్ ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, శివ, నితీష్, మల్లేష్, విష్ణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

-ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ .

-రాష్ట్రంలో అని జిల్లాలలో ఆర్‌టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

**దేవరకొండ జూన్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 బలోపేతం కొరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (గ్రామపంచాయతీ స్థాయి రాష్ట్ర స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 అనేది చాలా కీలకమైనది.ఇది ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడానికి మరియు ఈ చట్టాన్ని సమర్థవంతగా అమలు చేయడానికి ప్రభుత్వాలు చేపట్టావాల్సిన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, వారికి చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్‌టిఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో నిరంతరం ఆర్‌టిఐ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు , చేపడుతున్నట్లుగా సంక్షిప్తంగా చెప్పాలంటే సెక్షన్ 26 అనేది (ఆర్టీఐ), చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి ప్రభుత్వానికి అప్పగించిన ఒక్క బాధ్యత అని కిషన్ నాయక్ అన్నారు.



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

# నాటుసారా రహిత సమాజమే లక్ష్యం

-నందికొట్కూరులో ప్రత్యేక అవగాహన సమావేశం



**నందికొట్కూరు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన "నవోదయం 2.0" కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు, జిల్లా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ అధికారి సాదు రవికుమార్ సూచనలతో నందికొట్కూరు పట్టణంలోని నీలి షికారి పేటలో శనివారం ప్రత్యేక అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "నాటుసారా వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబాల పతనం జరుగుతుంది. ఈ వృత్తిని మానుకుని గౌరవప్రదమైన జీవితం సాగించాలి" అని పిలుపునిచ్చారు.నాటుసారా తయారీని పూర్తిగా మానుకునే కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.15,000 ఆర్థిక సహాయం అందించి, కిరాణా దుకాణాలు, కూరగాయల వ్యాపారం, గొర్రెల పెంపకం, బర్రెల పెంపకం వంటి స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతకు డీఆర్డీఏ/ఉపాధి హామీ పథకం ద్వారా డ్రైవింగ్, టైలరింగ్, కంప్యూటర్స్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.పిల్లల చదువుల కోసం గురుకుల పాఠశాలల్లో సీట్లు, పోటీ పరీక్షల మెటీరియల్స్ అందిస్తామని, అలాగే రేషన్ కార్డులు, పెన్షన్లు, పక్కా గృహాలు, ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు."ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇకపై కూడా నాటుసారా వ్యాపారం కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవు" అని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డ్వామా డీడీఓ శ్రీనివాసులు, అర్బన్ సీఐ అశోక్, ఎస్ఐ చంద్రశేఖర్, ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్ఐలు జఫరుల్లాహ్, భాష్యం శ్రీనివాసులు, మెప్మా విభాగం అర్చన తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తుల్లో లిఫ్ట్ భద్రతపై ఆందోళనలు



**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరంలోని బహుళ అంతస్తుల భవనాల్లో లిఫ్ట్ ప్రమాదాలు వరుసగా చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. ఇటీవల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు ప్రమాదం తప్పిన ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి.ఆసుపత్రులు, హోటళ్లు, మాల్స్, అపార్ట్మెంట్లలో లిఫ్టులు ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కనీస తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవన యజమానులు కూడా భద్రతా ప్రమాణాలను పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.లిఫ్ట్ భద్రతా ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం కరీంనగర్‌లో ప్రజల ఆందోళనకు కారణమైంది.

# కరీంనగర్‌లో మినీ జాబ్ మేళా

**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు ప్రకటన ప్రకారం, నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 9న కరీంనగర్‌లో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నారు.ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ఈ మేళా చేపడుతున్నారు. కాశ్మీర్ గడ్డ, ఫైర్ స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఈ-సేవ కేంద్రం పై అంతస్తులో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి ఎంపికలు ప్రారంభమవుతాయి. జిల్లా యువతకు ఉపాధి అవకాశాల కోసం ఈ మేళా ఉపయోగకరంగా నిలవనుంది.

# ఘనంగా ప్రొద్దుటూరి వెంకన్న గుప్త పెద్దకర్మ

-అన్నప్రసాదం నిర్వహించిన కుటుంబ సభ్యులు





**కురవి, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కురవి మండలం నల్లెల్ల గ్రామంలో ప్రొద్దుటూరి వెంకన్న గుప్త పెద్దకర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్త చిత్రపటానికి యాచారం మండలం తక్కలపల్లి, ఖానాపురం మండలం రంగాపురం, నల్లెల్ల గ్రామస్తులు, బంధువులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం, జనార్ధన్, శ్రీనివాస్ చారి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ దిష్టిబొమ్మ దహనం



**ఖానాపూర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని నిరసిస్తూ ఖానాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో బిజెపి నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నితీష్ రాథోడ్ మాట్లాడుతూ దేశంలో యుద్ధాల ప్రభావం వల్ల పలు దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో భారతదేశంలో 140 కోట్ల ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. చమురు, వంటగ్యాస్ కొరత లేకుండా, నిత్యావసర సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీనివాస్, కౌన్సిలర్ గుమ్ముల అశోక్, మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, మన్ కీ బాత్ కన్వీనర్ ఎనుగంధుల నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, నాయకులు బత్తుల నారాయణ, బండిపెల్లి ప్రకాష్, దుర్గి అజయ్, రాపెల్లి రవీందర్, రాజు యాదవ్, నడిమట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.కాక్రోచ్ జనతా పార్టీ ధర్నాకు ప్రతిగా బిజెపి నిరసన ఖానాపూర్‌లో చర్చనీయాంశమైంది.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన నాయకులు



**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు చందోజి తదితరులు పీసీసీ చీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ, “పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలి. రాబోయే రోజుల్లో భర్తీ చేయబోయే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవుల్లోనూ కష్టపడిన వారికి ప్రాధాన్యత కల్పించాలి” అని కోరారు.ఈ వినతిపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, “పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది” అని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# ఆచారి ప్రజల మనసు గెలిచిన నేత

-ఘనంగా 60వ జన్మదిన వేడుకలు




**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి 60వ జన్మదిన వేడుకలు శనివారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి.పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడని మాజీ జడ్పీటీసీ, రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్ కొనియాడారు. ఆమనగల్లులో నిర్వహించిన వేడుకల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారి, జిల్లా నాయకులు గోరటి నర్సింహా, చెక్కల లక్ష్మణ్, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు ధోలీ, ఎర్రవోలు మహేష్, మొక్తల వెంకటయ్య, సునీత ప్రశాంత్, నిరంజన్, కో-ఆప్షన్ సభ్యుడు అల్లాజీ గౌడ్, నాయకులు తోట గిరి యాదవ్, మల్లయ్య రాంపాల్ నాయక్, దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, మేడిశెట్టి శ్రీధర్, బాలు, గంగా రవి, కండె భాస్కర్, జానయ్య, పాతకోట శ్రీశైలం, ఆనంద్, వంశీ, యాదగిరి, శివ, పెద్దయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులు

-దరఖాస్తులకు ఆహ్వానం

**ఆమనగల్లు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు, విఠాయిపల్లి పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ పాండు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్ పాసైన మహిళలు అర్హులు కాగా, టీసీసీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులైన స్థానికులు అర్హులని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా ఎంఆర్సీ భవనంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# ఘనంగా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు





**ఖానాపూర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత రాష్ట్ర సమితి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో సాయిబాబా జంగల్ హనుమాన్ నుండి బస్టాండ్ వరకు భారీ కటౌట్లు, పార్టీ జెండాలు ఏర్పాటు చేసి వేడుకలకు వాతావరణం కల్పించారు.మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుర్జాపూర్ గ్రామంలో కేక్ కట్ చేసి, గోసంపల్లెలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.వేలాది అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు జరిపి, క్యాంపు కార్యాలయంలో అభిమానులు, నాయకులు జాన్సన్ నాయక్‌ను సన్మానించారు.జన్మదినం సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు, అభిమానుల ఉత్సాహం ఖానాపూర్‌లో వైభవంగా నిలిచాయి.

# ఏబీవీపీ నూతన కమిటీ ఏర్పాటు



**హుస్నాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం నూతన నగర కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, మెదక్ విభాగ్ కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ ఏబీవీపీ గత 77 ఏళ్లుగా దేశసేవలో భాగమై విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని గుర్తుచేశారు.నూతన కమిటీలో నగర కార్యదర్శిగా బత్తుల రాజు, ఉపాధ్యక్షులుగా బత్తుల సంతోష్, అంజి, సంయుక్త కార్యదర్శులుగా అరుణ్, రంజిత్, మహిళా కన్వీనర్‌గా శిరీష, కో-కన్వీనర్‌గా హాసిని, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా శశికుమార్, ఎస్ఎఫ్ఎస్‌గా సందీప్, ఖేల్ కన్వీనర్‌గా పూర్ణచందర్, మిషన్ సాహసి కన్వీనర్‌గా అశ్విని, కో-కన్వీనర్‌గా ప్రసన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా చరణ్‌ను ప్రకటించారు.ఈ సమావేశంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.హుస్నాబాద్‌లో ఏబీవీపీ కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టింది.

# విజయవంతంగా ముగిసిన బాడ్మింటన్ శిక్షణ శిబిరం



**హుస్నాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ ఇండోర్ స్టేడియంలో నెల రోజులుగా కొనసాగిన బాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జంగపల్లి వెంకటనర్సయ్య మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదం చేస్తాయని, ఇలాంటి శిబిరాల నుంచే జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారని అన్నారు. శిక్షణ ముగింపు టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో స్ఫూర్తి మొదటి స్థానం, భవిగ్న రెండవ స్థానం సాధించగా, బాలుర విభాగంలో నితీష్, అభిరామ్ విజేతలుగా నిలిచారు. బాలుర డబుల్స్‌లో నితీష్--అభిరామ్ జంట మొదటి స్థానం, సాయి ప్రణీత్--రుషికేశ్ రెండవ స్థానం పొందారు.విజేతలకు బహుమతులు అందజేయగా, సీనియర్ క్రీడాకారుడు అఖిల్ ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ దిలీప్ సింగ్, గంగిశెట్టి అఖిల్ పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.హుస్నాబాద్ ప్రాంతానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

# లయన్స్ నేత్ర వైద్యశాలకు మూడు ఐఎస్ఓ ధృవపత్రాలు



**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేకుర్తిలోని లయన్స్ నేత్ర వైద్యశాలకు నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, ఇంధన నిర్వహణ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు మూడు అంతర్జాతీయ ఐఎస్ఓ ధృవపత్రాలు లభించాయి.హాస్పిటల్ చైర్మన్ ఎం. ప్రకాష్ హాల్, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య చేతుల మీదుగా ధృవపత్రాలను స్వీకరించారు.ఈ గుర్తింపు ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించడంలో, పర్యావరణ పరిరక్షణలో, ఇంధన వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఆసుపత్రి నిబద్ధత మరోసారి చాటుకుంది. లయన్స్ నేత్ర వైద్యశాల సేవలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిలిచాయి.

## నేడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



**మర్రిగూడ, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం జరుగనుంది. నిపుణులైన వైద్యులు పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందిస్తారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమైన వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఉచిత శస్త్రచికిత్స చేసి తిరిగి తీసుకువచ్చే ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ తెలిపారు. 50 ఏళ్లు పైబడిన వారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, వాడుతున్న మందులతో ఉదయం 9 గంటలకు శిబిరానికి హాజరుకావాలని కోరారు.

## పంటల మార్పిడే తెలంగాణ వ్యవసాయానికి దిశానిర్దేశం

**రైతు సంక్షేమ కమిషన్ నివేదిక విడుదల**



**హైదరాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే పంటల మార్పిడి తప్పనిసరి అని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్కే భవన్‌లో కమిషన్ రూపొందించిన నివేదికను విడుదల చేసిన ఆయన, గత పదేళ్లలో సంప్రదాయ, ఉద్యాన, కూరగాయల పంటల సాగు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, పత్తి పంటలపై ఆధారపడటం రైతులకు ఇబ్బందులు కలిగిస్తోందని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధరలు కల్పించాలని నివేదికలో ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రటరీ గోపాల్, స్పెషల్ అధికారి కేశవులు పాల్గొన్నారు. కోతుల బెడద నివారణకు సోలార్ ఫెన్సింగ్, కుటుంబ నియంత్రణ చర్యలు అవసరమని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపి దున్నడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి తెలిపారు. రైతు సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, పప్పుధాన్యాలు, కందులు, కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశముందని నివేదికలో పేర్కొన్నారు.

## ఘనంగా ఆచారి జన్మదిన వేడుకలు



**మాడుగుల, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉద్యమాల ముద్దుబిడ్డ, పోరాట యోధుడు, బిజెపి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి 60వ జన్మదినం మాడుగుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఘనంగా జరిగింది. జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూదిని శివరాం రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ సమక్షంలో జరిగిన ఈ వేడుకలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు తుమ్మేటి వెంకటరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు దండు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటం గౌడ్, ఈర్లపల్లి మధు, సీనియర్ నాయకుడు గజ్జ నిరంజన్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఆదిమళ్ళ గిరి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బెల్లంకొండ కృష్ణ, మండల బూత్ అధ్యక్షుడు ఎం. శేఖర్, మహిళా మోర్చా నాయకురాలు సుగుణమ్మ, దళిత మోర్చా నాయకుడు పల్లేటి శివ తదితరులు పాల్గొని ఆచారికి శుభాకాంక్షలు తెలిపారు.

## లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరపాలక సంస్థ 17వ డివిజన్‌లో నెలకొన్న లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు కార్పొరేటర్ వేముల కవితా చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. శనివారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి రానున్నాయి.

## మర్రిగూడలో విద్యుత్ అంతరాయంపై ప్రజల ఆగ్రహం

**-ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**




**మర్రిగూడ, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నుండి గత కొన్ని రోజులుగా ఎలాంటి నియంత్రణ లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతోంది. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం 30 సార్లు పైగా కరెంటు అంతరాయం కావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలు పనులు నిలిచిపోయాయి. పశువులకు నీటి కొరత, పంటలకు నీటి సరఫరా సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మర్రిగూడ, కొండూరు, వట్టిపల్లి, ఎరుగండ్లపల్లి, తమ్మడపల్లి, వాటర్ గ్రేడ్ ఫీడర్లలో విద్యుత్ నిలిపివేయడంతో త్రాగునీటి సమస్య కూడా ఉత్పన్నమైంది. ట్రాన్స్కో అధికారులు సమయపాలన పాటించకపోవడం, జిల్లా సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేయకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపింది. "ఇలాంటి సమస్యలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాలేదు. రేవంత్ ప్రభుత్వంలో మాత్రం ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు" అని మండల ప్రజలు ఆరోపించారు. తక్షణమే ఉపకేంద్రంపై తగు మరమ్మత్తులు చేపట్టాలని, ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కు సుల్తానాపూర్ విద్యార్థి ఎంపిక

**-తిప్పారపు అశ్విత్ ప్రతిభకు గుర్తింపు**



**ఎలిగేడు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి తిప్పారపు అశ్విత్ జాతీయ స్థాయి లినేషనల్ మీన్స్-కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంఈవో నరేంద్ర మాట్లాడుతూ, "ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ పథకంలో అశ్విత్ ఎంపిక కావడం గర్వకారణం" అని తెలిపారు. ఎంపికైన విద్యార్థికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ. 12,000 చొప్పున మొత్తం రూ. 48,000 నేరుగా బ్యాంకు ఖాతాలో జమ కానున్నాయి. అశ్విత్ విజయాన్ని సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉపసర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## నీట్-2026 పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష సమావేశం




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాష్ట్రవ్యాప్తంగా నీట్-2026 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్‌లో అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21న జరగనున్న పరీక్షకు 24 పట్టణాల్లో 208 కేంద్రాలు ఏర్పాటు చేసి, 72,956 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, బందోబస్తు వంటి ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని ఆదేశించారు. సమీక్షలో వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగే ముఖ్యమంత్రి సభ, జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి, 10.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో 13,577 కోట్ల రూపాయలు జమ చేసినట్లు వెల్లడించారు. పరీక్షా నిర్వహణతో పాటు ధాన్యం కొనుగోలు, సభా ఏర్పాట్లు, పాఠశాలల పునఃప్రారంభం అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన చైర్‌పర్సన్




**కల్వకుర్తి, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పర్యటించారు. 7, 8, 9, 10, 11, 12వ వార్డుల్లో ప్రజల సమస్యలను వార్డు సభ్యులు చైర్‌పర్సన్‌కు వివరించారు. అనంతరం 16వ వార్డులో రూ. 2 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు ఎజాస్, కోడెల లలిత, గణేష్, చిత్తారి ఎల్లమ్మ, శ్రీను, చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, కొల్లోజు రాజేష్, రామకాంత్ రెడ్డి, మక్బుల్, నాయకులు గోరేటి శ్రీను, కేశవులు, శివప్రసాద్, రెహనా, శివ, దున్న సురేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో కలెక్టర్ పర్యటన

**-పరిశుభ్రత, సంక్షేమంపై దృష్టి**



**అచ్చంపేట, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ శనివారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో పర్యటించారు. పట్టణ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శానిటేషన్ పనులు, చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి వెళ్లేలా నిర్మాణాలను వేగవంతం చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరువాత అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. పాముకాటు, కుక్కకాటు మందులు సహా అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి పరిశుభ్రత, మందుల లభ్యత, సిబ్బంది హాజరుపై కఠినంగా సమీక్ష జరిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ ఆదేశించారు.

## శాతవాహనలో అధ్యాపక మెలకువలపై చర్చ




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన విశ్వవిద్యాలయంలో ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో అధ్యాపకులకు భోదన పద్ధతులపై చర్చా కార్యక్రమం జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అమెరికా అయోవా రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు మనసుపెట్టి బోధించాలి, సృజనాత్మకతను పెంపొందించాలి, పరిశోధనలో కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసే బాధ్యత అధ్యాపకులదేనని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపే ఆచార్యులు సమాజానికి అత్యవసరమని, ఇలాంటి కార్యక్రమాలు అధ్యాపకుల బాధ్యతలను మరింత స్పష్టంగా చేస్తాయని అన్నారు. ఈ సమావేశంలో డా. హరికాంత్, డా. పద్మావతి, డా. రమాకాంత్, డా. మనోహర్, డా. సురేష్ కుమార్, డా. జాఫర్, డా. సరసిజ, ఆచార్య సుజాత, ఆచార్య వరప్రసాద్, డా. మునవర్, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ వెలికితీయడంలో అధ్యాపకుల పాత్ర కీలకమని ఈ కార్యక్రమంలో స్పష్టం చేశారు.

## క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ శిక్షణ భాగస్వామ్య సంస్థలో దరఖాస్తులు స్వీకరణ

**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల కోసం శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఎన్ఎస్‌డీసీ, టాస్క్, ఈజీ ఎం ఎం, మెప్మా, ఎన్ఐఎమ్ఎస్ఎమ్ఈ, డీడీయూజీకేవై, పీఎంకేవై, పీఎంకేకే మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఎంపానెల్ అయిన సంస్థలు అర్హులు. ఎంపికైన సంస్థలు హైదరాబాద్‌లోని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని శిక్షణ కార్యక్రమాలను అమలు చేయాలి. దరఖాస్తులు జూన్ 8 నుండి 14 వరకు సాయంత్రం 5 గంటలలోపు రెండు సెట్ల హార్డ్‌కాపీల రూపంలో సమర్పించాలి. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం.

## మాజీ మేయర్ సునీల్‌రావుపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావుపై తీవ్ర విమర్శలు చేశారు. 47వ డివిజన్‌లోని మీకోసం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, రాజకీయ స్వార్థం కోసం తరచూ పార్టీలు మారడం సునీల్‌రావు అలవాటుగా మార్చుకున్నారని ఆరోపించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కృషి ఫలితమేనని, గతంలో ఆయన పాత్రను గుర్తించి ఇప్పుడు భిన్నంగా మాట్లాడడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. కేంద్ర పథకాల ద్వారా వచ్చిన నిధులను వ్యక్తిగత ఘనతగా చెప్పుకోవడం సరికాదని, ఫ్లైఓవర్ నిర్మాణం, తాగునీటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని విమర్శించారు. వినోద్‌కుమార్, మాజీ మంత్రి గంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమ పార్టీపై ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు గట్టిగా ప్రతిస్పందిస్తారని హెచ్చరించారు. సునీల్‌రావు వైఖరిపై బీఆర్ఎస్ నాయకులు ఘాటుగా స్పందించారు.

## నూతన ఆర్డీవోగా షర్మిల బాధ్యతలు స్వీకరణ



**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు. షర్మిల అధికారికంగా బాధ్యతలు చేపట్టగా, జిల్లా అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ పరిపాలనలో కొత్త ఆర్డీవోగా షర్మిల బాధ్యతలు ప్రారంభమయ్యాయి.

## 35 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పోలీసు శాఖలో 35 సంవత్సరాలుగా హోంగార్డుగా సేవలందించిన నాయిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై రాజేందర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఆయన మాట్లాడుతూ, రాజేందర్ తన సుదీర్ఘ సేవలో అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేసి పోలీసు శాఖకు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. అనంతరం అధికారులు, సిబ్బంది పూలమాల వేసి సన్మానించారు. సహచరులతో స్నేహపూర్వకంగా ఉంటూ విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి, ఇతర అధికారులు, హోంగార్డులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నాయిని రాజేందర్ సేవలు పోలీసు శాఖలో చిరస్మరణీయంగా నిలిచాయి.

# ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ వంగరి సత్తయ్య

**-సంతాప సభలో విప్లవ జోహార్లు**




**నల్లగొండ, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చర్లపల్లి మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ, సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ వంగరి సత్తయ్య స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్లో జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ, "నిజాయితీగా, కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ సత్తయ్య. ఎర్రజెండాను వీడకుండా పేదలకు వెలుగులు నింపిన గొప్ప నాయకుడు" అని కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా, ఎంపీటీసీగా చేసిన సేవలను గుర్తుచేశారు. సత్తయ్య సతీమణి పార్వతమ్మ కమ్యూనిస్టు కార్యకర్తలకు అన్నం వండి పెట్టిన త్యాగాన్ని, కుమారుడు వంగరి రమేష్ తండ్రి ఆశయబాటలో నడవాలని సూచించారు. సభ ప్రారంభానికి ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు సయ్యద్ హాశం, ఊట్కూరి నారాయణరెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, కార్పొరేటర్ దొడ్డి రమేష్, ఎల్‌పిటి మార్కెట్ చైర్మన్ జిల్లా బిక్షం, మాజీ జడ్పీటీసీ నామిని గోపాల్, శాఖ కార్యదర్శి పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాపోలు జయలక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ ఎన్న నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు జయలక్ష్మి, కుమార్తెలు గంజి భాగ్యవతి--గోపాల్, తాటి పద్మావతి, తిరందాస్ ధనలక్ష్మి, అలాగే పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, అద్దంకి నరసింహ, కన్నేకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చర్లగౌరారం లో ఘనంగా బాల పంచాయితీ

**-ముఖ్య అతిథులుగా టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిష్త్ ఐపీఎస్ ,జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**కనగల్ ,జూన్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్, కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, బాలల భద్రత, గ్రామాభివృద్ధి వంటి పలు సమస్యలపై తమ అభిప్రాయాలను అధికారుల ముందు ధైర్యంగా వ్యక్తపరిచారు. అతిథులు మాట్లాడుతూ పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచే పిల్లలకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించి, వారిని భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు వేరే దేశ భవిష్యత్తు వారి ఆలోచనలు ప్రాధాన్యం ఇవ్వాలని బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో యంగిస్థాన్, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, సురక్షిత బాల్యంపై చిన్నారులకు అవగాహన కల్పించారు బాలల సాధికారిక గ్రామీణ వేదిక కార్ నిలిచిన ఈ కార్యక్రమంలో మూడు వందలకు పైగా గ్రామస్తులు మహిళా సంఘాల ప్రతివీధులు యువత పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎంపీడీఓ వేద రక్షిత, సీఐలు, ఆదిరెడ్డి రాము కరుణాకర్ ఎస్ఐలు, రాజీవ్ రెడ్డి అంజలి. జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, రాజు రెడ్డి ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ--ప్రైవేట్ కళాశాలల సమస్యల

# పరిష్కారానికి ఏబీవీపీ డిమాండ్

**-వినతిపత్రం అందజేసిన జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్**




**నాగర్‌కర్నూల్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో వెంకట్ రమణ)కు జూనియర్ కళాశాలల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ల్యాబ్ సదుపాయాలు లేక విద్యాభ్యాసం దెబ్బతింటోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రైవేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. "ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, సరైన అనుమతులు లేకుండా కొన్ని కళాశాలలు నడుస్తున్నాయి. కనీస మౌలిక వసతులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. మెటీరియల్స్, ప్రత్యేక కోచింగ్ పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు" అని శాంతన్ ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, శివ, నితీష్, మల్లేష్, విష్ణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేల సంరక్షణపై మూడు గ్రామాల్లో గ్రామసభలు



లాలపల్లెలో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో ఉమాపతి



ముప్పిరితోట లో పాల్గొన్న తాసిల్దార్ యాకన్న ఎంపీడీవో భాస్కర్ రావు



లోకపేట లో

**-రైతులకు అవగాహన కల్పించిన అధికారులు**

**ఎలిగేడు, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని లాలపల్లి, లోకపేట, ముప్పిరితోట గ్రామాల్లో శనివారం లి"కేతి బచావో – – నేల సంరక్షణ"లిపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏవో ఉమాపతి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామసభల్లో రైతులకు నేల ఆరోగ్యం, భూసార పరిరక్షణ, సహజసిద్ధమైన ఎరువుల వినియోగం గురించి వివరించారు. పంట పొలాల్లో వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని ఎరువుగా మార్చాలని సూచించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అలాగే ఎలినినో వాతావరణ పరిస్థితులు, వర్షాభావం నేపథ్యంలో రైతులు స్వల్పకాలిక రకాల పంటలు, ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏలేటి వెంకట్ రెడ్డి, రాధ గంగా జమున, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, ఏవో ఉమాపతి, విద్యుత్ ఏఈ సంపత్ కుమార్, ఏఈవోలు సురేశ్, శరణ్య, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ప్రచార కార్యక్రమం




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:ప్రజాపాలన --ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి, కరీంనగర్‌లో జూన్ 6 నుండి 12 వరకు ప్రవేశాల ప్రచార కార్యక్రమం జరుగుతోంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, ఇప్పటివరకు 1000 మందికి పైగా విద్యార్థినులు ఆన్‌లైన్ దోస్త్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా చేరారని తెలిపారు. నాణ్యమైన విద్య, వసతి గృహ సౌకర్యాలు, ఉపాధి ఆధారిత కోర్సులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ అభ్యాస సదుపాయాలు, విశాలమైన గ్రంథాలయం, కెరీర్ మార్గదర్శక సేవలు కళాశాల ప్రత్యేకతలని వివరించారు.మహిళా విద్యాభివృద్ధిలో ఈ కళాశాల ప్రాంతంలో అగ్రగామిగా నిలుస్తోందని, నైపుణ్యాభివృద్ధి ద్వారా విద్యార్థినులను సాధికారత దిశగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ పి. స్వరూప, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎన్. మనోజ్ కుమార్, అదనపు నియంత్రణాధికారులు డా. బి. రజని దేవి, కె. సతీష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రవేశాలపై విశేష స్పందన లభిస్తున్నదని కళాశాల యాజమాన్యం తెలిపింది.

# బాలల వికాసం, మహిళా రక్షణపై అవగాహన సదస్సు



**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రజాపాలన --ప్రగతి ప్రణాళికలో భాగంగా మానకొండూరులో చిల్డ్రన్స్ పార్లమెంట్ బాల పంచాయత్ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, నాయకత్వ వికాసానికి బాల పంచాయత్ అద్భుత వేదికగా నిలుస్తుందని, పిల్లలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు, బాలల రక్షణకు కరీంనగర్ పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, 'స్నేహిత' కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో సీక్రెట్ బాక్సులు ఏర్పాటు చేసి విద్యార్థినుల సమస్యలను గోప్యంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని, ఫిర్యాదులు వాట్సాప్ లేదా కాల్ ద్వారా 8712670759 నంబరుకు పంపవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత, పుల్లయ్య, రమేష్‌తో పాటు షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం సభ్యులు, మహిళలు, బాలలు పాల్గొన్నారు.బాలల వికాసం, మహిళా రక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ సదస్సు విజయవంతంగా ముగిసింది.

# బస్టాండ్‌లో ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ ప్రారంభం




**కరీంనగర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల రక్షణ కోసం బస్టాండ్ ఇన్ గేట్ వద్ద కొత్త ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి, నిరంతర పర్యవేక్షణకు ఈ ఔట్‌పోస్ట్ దోహదపడుతుందని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీవ్ర ఎండలలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్‌ను పంపిణీ చేశారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రయాణికుల రక్షణకు ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# పచ్చదనం, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారమే వార్డు సభల ప్రధాన లక్ష్యం



**అమ్రాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని 20, 12వ వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభల్లో పచ్చదనం, పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, ఘన వ్యర్థాల నివారణతో పాటు స్థానిక సమస్యలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ పాషా, మాజీ కౌన్సిలర్లు రమేష్ రావు, ఖాజాబీ, వార్డు ఇన్‌చార్జి లక్ష్మణ్ బాబు, కో-ఆప్షన్ సభ్యురాలు షమీం, వార్డు ఆఫీసర్ గణేష్, కావ్య, మహిళా సంఘాలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.పచ్చదనం, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారమే వార్డు సభల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ప్రతాపరుద్రుని కోటలో ట్రెక్కింగ్



**అమ్రాబాద్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్లమల అటవీ ప్రాంతంలోని చారిత్రక ప్రతాపరుద్రుని కోటకు శనివారం ట్రెక్కింగ్ నిర్వహించారు.అచ్చంపేట అటవీశాఖ ఎఫ్‌డీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో నడవడం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నల్లమలలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించామని పేర్కొన్నారు. అచ్చంపేట నుంచి మన్ననూర్ సమీపంలోని నిరంజన్ షావలి దర్గా వరకు వాహనంలో వెళ్లి, అక్కడి నుంచి మూడు గంటల పాటు ట్రెక్కింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విశాఖ, హైదరాబాద్ నుంచి వచ్చిన పర్యాటకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌వో మహ్మద్ అబ్దుల్ సుబూర్, ఉప తహసీల్దార్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, కోశాధికారి పోల శ్రీను, బీట్ అధికారులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.ప్రకృతిలో నడక ఆరోగ్యానికి, ప్రశాంతతకు మార్గమని అధికారులు పేర్కొన్నారు.

# కోహెడ పండ్ల మార్కెట్ వద్ద విద్యార్థి నాయకుడి అరెస్ట్



**రంగారెడ్డి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని కోహెడ ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బత్తిని రాజ్ కుమార్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.సీఎం పర్యటనకు ముందు పరిస్థితులు ఉద్రిక్తం కావచ్చనే కారణంతో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్‌కు రాజ్ కుమార్‌ను తరలించారు. ఆయన అరెస్టు విద్యార్థి విభాగం కార్యకర్తల్లో ఆగ్రహం రేపింది.ప్రభుత్వంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ప్రయత్నిస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా భావిస్తున్నట్లు స్థానిక వర్గాలు వ్యాఖ్యానించాయి. సీఎం పర్యటనకు ముందు విద్యార్థి నాయకుడి అరెస్టు కోహెడలో చర్చనీయాంశమైంది.

# వోక్‌హార్డ్ ఫౌండేషన్ సమక్షంలో ఉచిత వైద్య సేవలు



**తుక్కుగూడ, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వోక్‌హార్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎఫ్‌సీఎల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో గత 7--8 సంవత్సరాలుగా తుక్కుగూడ పరిసర ప్రాంతాల్లోని 25 గ్రామాలు, తాండాలలో ఉచిత మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.ప్రజల ఇంటి వద్దకే చేరి సాధారణ పరీక్షలతో పాటు 40--50 రకాల ల్యాబ్ టెస్టులు ఉచితంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నిపుణుల సలహాలు ఇవ్వడం, తీవ్రమైన కేసులను ప్రముఖ ఆసుపత్రులకు రిఫర్ చేయడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తోంది. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న ఫౌండేషన్‌కు ప్రజలు, సర్పంచులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్ వినోద్ సారి కృషి ఈ సేవా కార్యక్రమాల విజయానికి ప్రధాన కారణమని, ఆయన సేవాభావం మరెంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను నిజం చేస్తూ గ్రామీణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఈ సేవా యజ్ఞం అభినందనీయం.

# గ్రామసభలతో సమస్యల పరిష్కారం

## -- కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ రూరల్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాసమస్యలు గ్రామసభల ద్వారా పరిష్కారం అవుతాయని, వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పైపులైన్ల మరమ్మత్తులు, నీటి ట్యాంకుల శుభ్రపరిచే పనులు, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు, వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి అంశాలపై దృష్టి సారించిన గ్రామాలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, చెత్త నిర్వహణ, అవెన్యూ ప్లాంటేషన్, బడిబాట వంటి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.పచ్చదనం, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామాభివృద్ధికి పునాది అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గ్రీన్ ర్యాలీ -- ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన సదస్సు




**సిద్దిపేట, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పరిషత్ హైస్కూల్, ఇందిరానగర్ కాలనీ పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, అనంతరం గ్రీన్ ర్యాలీ చేపట్టారు.సే నో టు ప్లాస్టిక్, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో చైతన్యం కల్పించారు.పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం అవసరమని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నార సంచులు, బట్ట సంచులు, మట్టి పాత్రలు వాడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. రాజ ప్రభాకర్ రెడ్డి, ఎన్జీవో సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బట్ట సంచులు, క్యాపులు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు.

# గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య



**హుస్నాబాద్ నియోజకవర్గం, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: చిగురుమామిడి మండలం బరిగేలపల్లి గ్రామానికి చెందిన పెసరు సదానందం (50) గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సదానందం ఐదు రోజుల క్రితం గడ్డి మందు సేవించగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. మొదట సివిల్ ఆస్పత్రిలో, అనంతరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించినా ఆరోగ్య పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు.మృతుడికి భార్య సరోజన, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబం, గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.రైతు మరణం గ్రామంలో కన్నీటి వాతావరణాన్ని సృష్టించింది.

## శ్రీ వినాయక నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి వినతి



**హయాత్‌నగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హయాత్‌నగర్ లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లోని శ్రీ వినాయక నగర్ కాలనీ అభివృద్ధి కోసం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు.కాలనీలో అంతర్గత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి లైట్లు, కరెంటు లైన్ పోల్స్, మంచినీటి వసతి లైన్, సీసీ రోడ్లు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు. ఈ వినతిపత్రం బీఆర్ఎస్ నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో సమర్పించబడింది.కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దొడ్డి లింగం, సభ్యులు కనకారావు, దుర్గాప్రసాద్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

## పట్టణ పరిశుభ్రత,ప్రజా సమస్యల పరిష్కారానికై వార్డు సభ




**అచ్చంపేట, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మురళి ఆధ్వర్యంలో 20, 12వ వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.పచ్చదనం, పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, ఘన వ్యర్థాల నివారణతో పాటు వార్డుల్లో ఉన్న సమస్యలపై ఈ సభలో చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ పాషా, మాజీ కౌన్సిలర్లు రమేష్ రావు, ఖాజాబీ, వార్డు ఇన్‌చార్జి లక్ష్మణ్ బాబు, కో–ఆప్షన్ సభ్యురాలు షమీం, వార్డు ఆఫీసర్ గణేష్, ఆశా వర్కర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణ పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభలు ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్


**ఖానాపూర్, జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శ్రీకారం చుట్టారు.5వ వార్డులో బస్టాండ్ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ (సులబ్ కాంప్లెక్స్) నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మేస పోసమ్మతో పాటు చైర్మన్ అంకం మౌనిక మహేందర్, వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.తరువాత మున్సిపల్ కార్యాలయంలో కొనుగోలు చేసిన జెసిబి యంత్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల కౌన్సిలర్లు, ఎమ్మార్వో, నాయకులు, ప్రజలు హాజరయ్యారు. అదే రోజు ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేసి వారిని సంతోషపరిచారు.పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు.

## సుఖోయ్-57 తయారీ కోసం భారత్‌కు సహకరిస్తాం

**న్యూఢిల్లీ జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఫిఫ్త్ జనరేషన్ సుఖోయ్–57ని భారత్‌తో కలిసి సంయుక్తంగా ఉత్పత్తి చేసేందుకు రష్యా అనుకూలంగా ఉంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత విదేశాంగ విధానాన్ని పుతిన్ ప్రశంసించిన విషయం తెలిసిందే. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరుగుతున్న సమావేశాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్కడ సుఖోయ్–57 యుద్ధ విమానం తయారీకి సంబంధించిన అప్‌డేట్ కూడా ఇచ్చారు. భారత్‌తో రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దీనిలో భాగంగానే స్టీల్త్ ఫైటర్ విమానం సుఖోయ్–57ని రెండు దేశాలు కలిసి తయారీ చేయనున్నట్లు చెప్పారు.అడ్వాన్సడ్ ఫైటర్ జెట్ తయారీ అంశంలో భారత్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సుఖోయ్–57 విమానాన్ని సంయుక్తంగా డెవలప్ చేసే అంశంలో భారత్‌కు స్నేహ హస్తాన్ని చాచామన్నారు. ప్రస్తుతం ఉన్న యుద్ధ విమానాల్లో ఇదే బెస్ట్ అని తెలిపారు. సంయుక్తంగా ఈ యుద్ధ విమానం తయారీ అంశంలో భారత్‌పై ఎటువంటి వత్తిడి ఉండబోదన్నారు. అయితే ఈ అంశంపై కేంద్ర రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని భారత విదేశాంగ శాఖ చెప్పింది.

# ఆస్ట్రేలియాలో లక్ష బొద్దింకలు సీజ్.

### దేశ చరిత్రలో ఇదే పెద్ద ఆపరేషన్..!



**న్యూఢిల్లీ జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆస్ట్రేలియా లో నిషేధిత బొద్దింకల కోసం అధికారులు జరిపిన ఒక భారీ ఆపరేషన్‌లో లక్షకుపైగా బొద్దింకలు సీజయ్యాయి. దేశంలోకి దిగుమతి చేసుకోవడం లేదా పెంచడంపై నిషేధం ఉన్న ఈ బొద్దింకలను ఒకే బ్రీడర్ నుంచి పట్టుకోవడం సంచలనం సృష్టిస్తోంది. దేశ చరిత్రలో అకశేరుకాలకు (వెన్నెముక లేని జీవులు) సంబంధించి ఇదే అతిపెద్ద ఆపరేషన్ అని అధికారులు వెల్లడించారు. న్యూసౌత్ వేల్స్ రాష్ట్రంలోని బాథర్స్ట్ నగరంలో మే నెలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక కమర్షియల్ బ్రీడర్ వద్ద జరిపిన సోదాల్లో మడగాస్కర్ హిస్సింగ్ దూబియా జాతులకు చెందిన లక్షకుపైగా బొద్దింకలను గుర్తించినట్లు ఆస్ట్రేలియా పర్యావరణ విభాగం తెలిపింది.వీటి విలువ సుమారు 2,00,000 ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ.1.35 కోట్లు) ఉంటుందని అంచనా. ఈ మడగాస్కర్ బొద్దింకలు ప్రపంచంలోనే అతిపెద్ద జాతులలో ఒకటి. ఇవి 5 నుంచి 8 సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. సాధారణ ఆస్ట్రేలియన్ బొద్దింకల కన్నా ఇవి చాలా పెద్దవి. స్థానికంగా పాములను పట్టే స్టెఫానీ లెస్సర్ మాట్లాడుతూ.. పెంపుడు సరీసృపాలకు తక్కువ ఖర్చుతో కూడిన ఆహారం అందించేందుకు ఈ పెద్ద బొద్దింకలను అమ్ముతున్నారని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో కఠినమైన బయోసెక్యూరిటీ నిబంధనలు అమల్లో ఉన్నాయి. దేశీయ వృక్ష, జంతుజాలాన్ని కాపాడేందుకు ఇలాంటి విదేశీ జీవులను పెంచడం, అమ్మడం చట్టవిరుద్ధం.విదేశీ బొద్దింకలు పర్యావరణానికి ప్రమాదకరం కావచ్చని, స్థానిక జీవవైవిధ్యానికి హాని కలిగించడంతో పాటు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. అయితే బాథర్స్ట్‌కు చెందిన బ్రీడర్‌పై ప్రస్తుతానికి ఎలాంటి అభియోగాలు నమోదు చేయలేదని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బొద్దింకలన్నింటికీ కారుణ్య మరణం విధించనున్నట్లు వారు తెలిపారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 5.0 తీవ్రత..



**సిమ్లా జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హిమాచల్ ప్రదేశ్‌లో భారీ భూకంపం సంభవించింది. రాత్రి వేళ ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ సమాచారం ప్రకారం, ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0 గా నమోదైంది. చంబా జిల్లాలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చంబా, ధర్మశాల, డల్హౌసీ, భర్మౌర్, కాంగ్రా, కులు మరియు రాజధాని సిమ్లా సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు బలంగా కంపించింది. ఈ భూకంప ప్రభావం కేవలం హిమాచల్ ప్రదేశ్‌కే పరిమితం కాలేదు. పక్కనే ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో పాటు చండీగఢ్ తదితర ఉత్తర భారత ప్రాంతాల్లోనూ స్వల్ప ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. చంబా పరిధిలోని హోలీ ప్రాంతంలో కొన్ని ఇళ్లకు స్వల్పంగా దెబ్బతిన్నట్లు (గోడలకు పగుళ్లు) సమాచారం. ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం కానీ, భారీ ఆస్తి నష్టం కానీ సంభవించలేదని అధికారులు వెల్లడించారు.

## లాలూ, రబ్రీ దేవికి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉపసంహరణ..

- ఆర్జేడీ కార్యకర్తలు కర్రలతో కాపలా





**పాట్నా: జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ మాజీ ముఖ్యమంత్రులైన లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవికి 'జెడ్ ప్లస్' భద్రతను ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించింది. దీనిపై వారిద్దరూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన తక్కువ స్థాయి భద్రతా సిబ్బందిని వెనక్కి పంపించి వేశారు. ఈ నేపథ్యంలో లాలూ యాదవ్, రబ్రీ దేవిల భద్రత కోసం వారి బంగ్లా వద్ద ఆర్జేడీ కార్యకర్తలు కర్రలతో కాపలా ఉన్నారు. ఈ ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.కాగా, లాలూ, రబ్రీదేవి కుమారుడు, బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన తేజస్వి యాదవ్ కూడా తన వై కేటగిరీ భద్రతను వెనక్కి పంపించారు. అయితే తన తల్లిదండ్రులు, మాజీ ముఖ్యమంత్రులైన లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవికి జెడ్ ప్లస్ సెక్యూరిటీని తగ్గించడంపై వారి కుమార్తె రోహిణి ఆచార్య స్పందించారు. తన కుటుంబానికి హాని కలిగించాలనే దురుద్దేశంతోనే వారి భద్రతను తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

## గోవాలో విషాదం..

-రోడ్డుపై చెత్త పడేసిన యువకుడు..
వీడియో వైరల్ కావడంతో ఆత్మహత్య

**న్యూఢిల్లీ జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సోషల్ మీడియా కారణంగా గోవాలో ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. రోడ్డుపై ఒక వ్యక్తి చెత్త పడేస్తుండగా వైరల్ కావడం, అతడిపై ట్రోలింగ్ జరగడం వంటి కారణాలతో కుంగిపోయిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగినట్లు స్తానిక పోలీసులు తెలిపారు. ఉత్తర గోవాలోని మాపుసాకు చెందిన సామ్యూల్ గార్విన్ డే బ్రగాన్సా అనే 2 ఏళ్ల విద్యార్థి ఇటీవల రోడ్డుపై చెత్త పడేశాడు. దీన్ని అక్కడివారెవరో వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో వైరల్ అయింది. పెద్ద చర్చకు దారితీసింది.



సామ్యూల్‌పై ట్రోల్ జరిగింది. అందరూ అతడి చర్యను విమర్శించారు. తను చేసిన పని నిర్లక్ష్యానికి నిదర్శనం అని, అతడు చేసిన పని వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకావం ఉందని విమర్శించారు. ఈ నేపథ్యంలో సామ్యూల్‌పై మపుసా పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. దీంతో సామ్యూల్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అటు ట్రోలింగ్, పోలీస్ కేసు కారణంగా తీవ్ర ఒత్తిడికి గురైన అతడు గురువారం రాత్రి తన బాత్‌రూమ్‌లో పిస్టల్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు.. గాయపడిన అతడిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో సామ్యూల్ కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడు ఆత్మహత్యకు చేసుకునేందుకు కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని స్తానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. సామ్యూల్ ఆత్మహత్యపై ప్రభుత్వం స్పందించింది. అతడి ఆత్మహత్యపై విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని గోవా సీఎం ప్రమోద్ సావంత్ ఆదేశించారు. పోలీసులు దీనిపై విచారణ జరుపుతున్నారు.

## మమత ఎంపీ సీటు కోసం సౌరవ్ గంగూలీ రాయబారం..

**న్యూఢిల్లీ జూన్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అదినేత్రి మమతా బెనర్జీ రాజకీయ భవిష్యత్ చుట్టూ అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. ఆమె పార్లమెంట్ స్తానం నుంచి పోటీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ చొరవ తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మమత ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు.ఆమె పార్టీ టీఎంసీ కూడా ఘోర పరాజయం పాలైంది. దీంతో ఇప్పుడు ఆమె రాజకీయ భవిష్యత్ ఏంటనేది ప్రశ్నార్థకంగా మారింది. తాజా సమాచారం ప్రకారం ఆమె లోక్‌సభకు ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్నారనే ప్రచారం మొదలైంది. ప్రస్తుతం బెంగాల్‌లో ఎన్నికలేమీ లేవు. అందుకు తన పార్టీకి చెందిన బహరాంపూర్ ఎంపీ యూసుఫ్ పఠాన్‌ను రాజీనామా చేయించాలని భావిస్తున్నారు.





ఆయన రాజీనామా చేస్తే అక్కడ ఉప ఎన్నిక వస్తుంది. ఆ స్తానం నుంచి మమత పోటీ చేస్తారు. అయితే, ఈ విషయంలో యూసుఫ్ పఠాన్‌ను ఒప్పించేదెవరు..? ఈ విషయంలోనే సౌరవ్ గంగూలీ పేరు తెరపైకి వచ్చింది. మమత తరఫున యూసుఫ్ పఠాన్‌తో సౌరవ్ గంగూలీ రాయబారం నడిపారని ప్రచారం జరుగుతోంది.ఈ మేరకు బెంగాల్‌కు చెందిన ఒక పత్రిక కథనాన్ని ప్రచురించింది. యూసుఫ్ పఠాన్‌ను రాజీనామా చేయాలని సౌరవ్ గంగూలీ కోరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ప్రచారాన్ని సౌరవ్ ఖండించారు. ఈ వార్తలో నిజం లేదన్నారు. తాను ఎప్పుడూ యూసుఫ్ పఠాన్‌ను కలవలేదన్నారు. తాను యూసుఫ్‌తో మద్యవర్తిత్వం వహించడం లేదని స్పష్టం చేశారు.

# నీలగిరి-సాహితీసంగమం -8

## శీర్షిక-పద్యవైభవం

శా.మాకున్ భాగ్యముపద్యవిద్యయిది సమ్మానమ్మునౌ భారతీ!
ఈకైతల్ భవదీయదృష్టిమహిమా హేవాకమై నిల్చెడిన్
రాకాచంద్రసమానచంద్రిక మదిన్ రాజిల్లవాగర్థముల్
నీకారుణ్యమె ,తల్లి!పద్యమనగా నీరాజనాలందుమా!

శా.పద్యమ్ముల్ భువి వేద ఋక్స్రభలతో భాసించునిత్యంబు ,నై
వేద్యంబై జనుభారతీసతికి ,తావేదాంతసారంబుగా
పద్యమ్మే వరకచ్ఛపీశృతులుగా ప్రాసాన్వితంబైనదీ
పద్యమ్మే రసవత్కవిత్వ విలసత్ భాగ్యంబు నాపాలికిన్.

శా.పద్యమ్ముల్ మధుగానయోగ్యమగుచున్ బంధించు చిత్తాలనే
పద్యమ్ముల్ రసవత్కవిత్వ గరిమన్ భావార్థసౌజన్యమౌ
పద్యమ్ముల్ బహుళప్రయోజనపురూపంబంచు నేనెంచెదన్
పద్యమ్మే వసుధాస్థలిన్ తెనుగునన్ భద్రంబిడున్ సత్కవీ!

అవధానిని,డా!!.వేదాలగాయత్రీదేవి

## శీర్షిక: స్వప్న ప్రకరణము

ఆ వె
కలల వలన మనకు కలుగు లాభము కొంత
మనసు నున్న బాధ మాయమౌను
శుభ్ర పడిన మనసు స్ఫూర్తి దాయక మౌను
కొత్త శక్తి మనకు కూడు చుండు

ఆ వె
మంచి చెడ్డ కలలు మనకు కలుగుచుండు
కలల లోన పీడ కలలు కొన్ని
ఎన్ని కలలు కన్న నన్ని యర్థము కావు
అర్థ మైన కూడ వ్యర్థమగును

ఆ వె
మనసు సంచరించి మానవ నాడుల
వాత పిత్త శ్లేష్మ వ్యాపకమున
చూచు చుండు కలలు సుప్త చేతనమున
తీరు తెన్ను లేవి తెలియ కుండి

సత్యనారాయణ బొలిశెట్టి,
హైదరాబాద్

## మాతృమూర్తి

తే.గీ.
తనకు బదులుగ బ్రహ్మయే తల్లినిలను
సృష్టి జేసెను వరముగా జీవులకయి
పెన్నిధిగ నుండు జనులకు ప్రీతిమీర
తల్లి దైవముగ వరలు ధరనుకనగ

తే.గీ.

రక్తమాంసములీయగ రక్షనిచ్చి
జన్మనిచ్చు, పిల్లలకయి జనని, తనదు
స్పర్శలో యనురాగము పంచి యిచ్చి
ఊపిరున్నంత వరకును నూతమిడును

తే.గీ.
సతము సన్మార్గమునెరిపి శాంతి గూర్చు
సహనశీలి తల్లి కిలను సాటిజెప్ప
మాటలెన్నన కరువౌను మహితచరిత
నతిని జేసెద ప్రియముగ మతిని నిలిపి.

మాతా గంగాభవాని శాంకరీ దేవి,
చెన్నై.

## ఆసాంతం...

ఎన్ని శ్లోకాలు ఉదయమే చదివినా
భక్తితో కొండ మెట్లు ఎన్ని ఎక్కినా
అలుపెరుగని భక్తి పాటలు పాడినా
నోటితో భగవంతుడి పేరు తలచినా
ముకిళిత హస్తాలతో ఎంతగా వేడుకున్నా
శ్రద్ధగా దేవునికి ఎన్ని అలంకరణలు చేసినా
నిద్రాహారాలు మాని ఉపవాస దీక్షతో పాల్గొన్నా
మనసున హారతిని కళ్ళకు అద్దుకోకపోతే ఫలితం శూన్యం
మది నిండుగా భక్తిని నింపితే చాలు ప్రశాంతం ఆసాంతం

శశిశేఖర్ అల్లంకి
ఏలూరు

### తెలంగాణా ఆవిర్భావదినోత్సవం

సీసం:
వీర తెలంగాణ విప్లవించిననేల
పోరుచేసినరోయి పాటమరించి!
నైజాము రాకాసి పైజాము లాగేసి
పాతరేసినరోయి పట్టుబట్టి!
వలసవాదులుచేరి జలగలా పీడించ
జట్టుగట్టినరోయి జానపదులు!
అస్తిత్వపోరాట మాయుధమ్ముగచేసి
అసువులు బాసియు అమరులైరి!

ఆ. వె:
దగ్ధమయ్యి కూడ తలవంచ లేదురా
నేలకొరిగినారు వేలకొలది!
తెగువజూపినారు తెలగాణ బిడ్డలు
అంబరాని కెగిసె సంబరాలు!!

డా. యర్ర హరికిషన్ (ఎర్రన)

### శీర్షిక: వడ్డించిన విస్తరి

సీసము:

బ్రతుకుట కొఱకని వలసిన విధముల
మునుపే గలవుగద! మన నిధులగు
విజ్ఞాన సాహిత్య వీధిన నరుడా!
మరలది యేలన మరలి వెన్నఁక
వైపుగ యానము! వడ్డన కలిగిన
విస్తరి నందిన పెన్నిధులను
గాంచని విధముగ కన్నుల మూయుట
వృద్ధి యదెట్లగు! పిచ్చి తనము.

తేటగీతి:

చదువుట మొదలిడుమ యక శాస్త్రములను
నడవడికయు భుక్తియును సనాతనమున
వివిధ గ్రంథములందున విత్తములగ
మనకు లభ్యమగును! జాగు మానుకొనుమ.

ఇరువంటి నాగ దుర్గా మాధురీ
దేవి (నాగిని)భాగ్యనగరము

## పట్నవాసము

మంజరీ ద్విపద:
పరుగులు పెట్టుచు పట్నము జేరి,
పడితి కష్టము లను పట్న వాసమున,
గాలియు,నీరును కలుషిత మేను,
పిలచిన పలికెడి పెద్దలు లేరు,
కష్టము వచ్చిన కన్నీరు గార్చు
నాథ్నుఁడు లేడుగ నగర వాసమున,
సంతోష మే లేదు సంపద యున్న
చింత,చికాకులు,చీదర తప్ప,
గమ్యము జేరగ గంటలు గడుచు,
చేవళమును తగ్గి శక్తియు యుడుగు
గొప్పలు జెప్పుచు గోప్యము తోడ,
బ్రతుకు సాగింతురు భారము గాను,
నగర జీవనమన్న నరకప్రాయమని,
తెలియ వచ్చెను నాకు తేట,తెల్లముగ.

వసుమతీ జగన్నాథం.
హైదరాబాద్.

### నేటి తల్లిదండ్రులు - తనయులు

తే.గీ.
కొడుకులను తల్లిదండ్రులు గొప్ప గాను
పెంచి పెద్దవారిని జేయ ప్రేమ తోడ
కన్న వారిపై జూపక గౌరవమును
తన్ని తరుము చుండెను నేడు తనయు లిలను
తే.గీ.
చీము నెత్తురు చిందించి చెమట నోడ్చి
కడుపు మాడ్చుకొనుచు పెంచ కన్న వారు
తల్లి తండ్రితో తనయులు తగవులాడి
దార మాటను విని వారి తరిమి కొట్టె
తే.గీ.
బ్రతుకు చుందురు తలిదండ్రి భ్రమలలోన
సుతులు సుఖపెట్టి తమనింక జూచెదరని
బంధములను తెంచి సుతులు వారి తోడ
కలలు జననీ జనకులకు కల్ల జేసె

మరింగంటి శ్రీనివాస్
హైదరాబాద్

## ఛందో విలాసం

ఓ మగువ! నే వర్ణించే నీ అందం “ఛందస్సు” అయితే
నీ చుట్టుండే చెలికత్తెలు “ఉత్పలమాల, చంపకమాల”
నీవుండే వ్యాకరణ కోటకు భటులే! “శార్దూలం, మత్తేభం”
నీ కురుల “కందం” మల్లెల సుగంధం. నీ అందానికే “అలంకారాలు”
నిన్ను ఆరాధించేవారు “విభక్తులు”
నా దృష్టిలో నువ్వు తేటవెలుగుల “తేటగీతివి”
నిన్ను ఆరాధించే నేను “ఉత్తమపురుషున్ని”
నీ మాటలు మధురంగా అనిపించినా “సీసం” లాంటివి.
నే రచించే ప్రతి శతకానికి నీ పేరు “మకుటం” గా... పెడుతా!

శివ ( రుద్రసముద్రం,
నారాయణ పెట్ జిల్లా )

## కన్నపేగు

..................

తొమ్మిది నెలలు గర్భాన మోసి
పేగు తెంచుకుని జన్మనిచ్చిన తల్లి..
నా జీవితానికి నువ్వే మూలం
నా సర్వస్వానికి నీ ప్రేమే పునాది!

ఈ లోకానికి నన్ను పరిచయం చేశావు
లోకం మెప్పు పొందేలా ఎదగమన్నావు
నా సంతోషంలో నీ సంతోషం వెతికావు
నా ఆకలి తీర్చి నువ్వు తృప్తిపడ్డావు.

నీ జీవితాన్ని నాకోసం ధారపోశావు
నీ కన్నులలో నా కలలను దాచావు
కంటికి రెప్పలా నన్ను కాపాడావు
నా ప్రతి ఆశను తీర్చి మురిసిపోయావు.

లోకమంతా నన్ను ఒక మనిషిగా చూస్తే
నువ్వు మాత్రం నన్ను నీ ప్రాణంగా చూశావు
నువ్వు నా కన్నతల్లివి మాత్రమే కాదు
నా ప్రతి అడుగును నడిపించే దైవానివి!

వెలకట్టలేని మహా నిధి నీ ప్రేమ
ఎప్పటికీ తీరని దాహం నీ ఆప్యాయత
నిస్వార్థానికి నిలువెత్తు నిదర్శనం
‘అమ్మ’ అనే రెండక్షరాల అనంత కావ్యం!

గాధం అరుణ్ కుమార్,
బి. టెక్, సెకండ్ ఇయర్,
వరంగల్.

## ఆ!!వె!! ప్రహేళిక

చెట్టుకింద నీడ చేసిన పాపాలు
వెంటబడును కర్మ విరులు ముడువ
మగువ మురియు మగడు మంత్రిత్వ శాఖలు
పట్టుబట్టి చూపు ప్రగతి కృష్ణ!!

చెట్టుమీద పిట్ట పట్టు చీరలు గోరు
పడతి తాగుబోతు పతిని నమ్మ
వలదు గోమయమ్ము పంటభూమికి మేలు
గూర్చు చెలిమి హితము గోరు కృష్ణ!!

మూతపైననుండు ముఖము ముందుండను
తోకవెనుకనుండు తోలుపైన!
తేనెపట్టునుండు గోనెబస్తానుండు
చదివిచెప్పు కృష్ణ చక్కగాను!!

గడ్డం కృష్ణారెడ్డి.రేపాల సూర్యాపేట!

శా!!
అజ్ఞానంబు తొలంగజేయు ప్రభువా ఆచార్యదేవోభవా
సుజ్ఞానుండవు నీవె కావ గురుడా స్వోపార్జితా మూర్తయే
విజ్ఞానంబున నిన్ను మించరెవరున్ వేదాంతవేద్యా గురో
ప్రజ్ఞా పాటవమందజేయ వినతిన్ ప్రార్థింతుమో బ్రహ్మమా!!

కవికోకిల -తిప్పారపు
లక్ష్మీ నర్సయాచార్యులు
వెదిర

## గోమాత

ఆటవెలది

సర్వ వ్యాధులకును సంజీవనియె యావు
గోవు దర్శనంబు కోటి ఫలము
సిరుల నొసగునట్టి శ్రీలక్ష్మి దేవియె
పూజ జేసినంత పుణ్యమలరు !

పంచగవ్య మంత ప్రజలకారోగ్యంబు
రూపు మాపు మేని రుగ్మతలను
పూజ్యనీయురాలు పుడమినందునగోవు
సేవ జేయు జన్మ పావనంబు !

గోవు పూజ తోడ గోత్రము వృద్ధియౌ
కొలువు దీరు లక్ష్మి గోవులున్న
కోట్ల కన్న విలువ గోమాత పూజయే
గోమయమ్ము మనకు గొప్ప యాస్తి!

కొంటికర్ల లలిత
ధర్మపురి

## తెలుసు కొనుము

ఆటవెలది.. పద్యాలు

ఇత్త డెంత రుద్ద పుత్తడి యగునెట్లు
రోల్డు గోల్డు నెపుడు గోల్డు కాదు
కాకి యెట్లు యగను కోకిల మాదిరి
తెలుసు కొనుము జేపి తెలివి తోటి

వంచకుండు నెపుడు వంచన జేయును
చెడ్డవాడు నెపుడు చెడును చేయు
తూటి కూర నెట్లు తోట కూర యగును
తెలుసు కొనుము జేపి తెలివి తోటి

మూర్ఖ నరుని మాట మురికియే యగుచుండు
మంచి నరుని మాట మధురముండు
మంచి చెడుల మధ్య మర్మమిదేయుండు
తెలుసు కొనుము జేపి తెలివి తోటి

జాధవ్ పుండలిక్ రావు పాటిల్

## మానవత్వం చిగురించాలి

మానవత్వం ఉన్నవాడే మనిషి అవుతాడుగా!
అది లేనినాడు దానవుడేగా!
నోటితో నవ్వుతూ నొసలుతో
వెక్కిరించే స్వభావంమారాలి.
ఇతరులలో తప్పులెశీచడం మాని,
మంచితనాన్నిప్రోత్సహించాలి.
స్వార్థగుణం విడిచిపెట్టి,
ఉదారగుణం పెంచుకోవాలి
ఎదుటి వాడిని చూసి ఈర్ష్య పడడం మాని,
సంతోషపడితే మనకి మేలు జరుగునని
తెలుసుకోవాలి.
మనిషితత్వం వికసిస్తేనే
దానవత్వశీ నశించి
మానవత్వం పెరుగుతుంది..
అప్పుడు మానవుడే
మహనీయుడవుతాడు.
అప్పుడే అందరిలో
అన్నిటిలో ఆ భగవంతుని
చూడగలుగుతాం.

డా జి భవానీ కృష్ణమూర్తి
హైదరాబాద్